
# అమ్మడైరీ



చీకట్లో నల్లత్రాచులా ముందుకు దూసుకెళుతోంది రైలు.

అంతవరకూ మాట్లాడి మాట్లాడి బాగా అలిసిపోయారేమో ఆ కంపార్టుమెంటులోని ప్రయాణీకులందరూ నిద్రలోకి జారి పోయారు. కానీ, రవిచంద్రకు మాత్రం నిద్రరావటం లేదు. ఏవో ఆలోచనలు అతణ్ణి వెంటాడుతున్నాయి.

ఎడమచేతి మణికట్టు దగ్గరున్న చొక్కాను వెనక్కుతోసి టైమెంతో చూశాడు. ఒంటిగంట కావస్తోంది... లేచి టాయ్‌లెట్‌కు వెళ్ళొచ్చి అప్పర్‌బెర్త్ చేరుకొని దుప్పటి పరుచుకున్నాడు.

సూట్‌కేస్ తెరిచి పైనున్న పుస్తకాన్ని అందుకున్నాడు.

అది మామూలు పుస్తకం కాదు... డైరీ!

డైరీ అట్ట తిప్పగానే అతడికి రెండు ఐదు వందల రూపాయల నోట్లు కనిపించాయి.

"కన్నా... ఈ డబ్బు నీ దగ్గరుంచు. నువ్వు రైలు దిగే సమయానికి నీ మనసు మార్చుకొని నువ్వు మళ్ళీ ఇక్కడకు వచ్చేయాలనుకుంటే- రిటర్న్ టికెట్ కోసం దీన్ని ఉపయోగించు. కాదనుకుంటే దీన్ని నువ్వు మరే ఇతర ఖర్చుకైనా వాడుకో... ఇంతగా నచ్చచెప్పినా నువ్వు వెళ్ళడానికే నిర్ణయించుకున్నావంటే, నిన్ను నేను పూర్తిగా కన్విన్స్ చేయలేకపోయాననే అనుకుంటున్నాను. ప్రస్తుతం నువ్వున్న మానసిక స్థితిలో... నువ్వు తీసుకున్న నిర్ణయం ముందు- బహుశా నా మాటలు నీ చెవికెక్కలేదేమో! అందుకే ఈ డైరీని చదువు... నన్ను అర్థం చేసుకో!! ఆయా సమయాల్లో నేను పడ్డ సంఘర్షణ... నేను పొందిన మానసిక వేదన... అదే మూడ్‌లో ఉండి రాశాను కాబట్టి, అప్పటి నా పరిస్థితిని కొంతవరకైనా అర్థం చేసుకో. సావకాశంగా దీన్ని నువ్వు రైల్లో చదివి ఈ అమ్మ మనసేంటో తెలుసుకో" అమ్మ మాటలు గుర్తుకొచ్చి ఆప్యాయంగా డైరీని తడిమాడు రవిచంద్ర అమ్మను తాకినట్టే ఉంది... అది అమ్మడైరీ.

గబగబ పేజీ తిప్పాడు.

తారీఖులు... సంవత్సరాలు చూడ్డంలేదతను. అక్షరాల వెంబడి అతడి కళ్ళు పరుగెడుతున్నాయి...

ఈరోజు జరిగిన సంఘటన నాకేమాత్రం సంతోషాన్ని కలిగించలేదు. నేను పడ్డ బాధ ముందు- నేను 'పెద్దదాన్ని' అయ్యానన్న ఆనందం దూదిపింజెలా తేలిపోయింది. అమ్మా నాన్నలు సంబరపడ్డా అది వాళ్ళను అట్టే ఓ ఐదు నిమిషాలు కూడా స్థిమితంగా ఉంచలేకపోయింది... అధిక రక్తస్రావంతో లుంగచుట్టుకుపోయి నొప్పితో గగ్గోలు పెట్టిన నన్ను ఆసుపత్రికి తరలించిన రోజును మరపురానిదినంగా ఎలా గుర్తుపెట్టుకోగలను?

***

మరుసటి నెల... బహిష్టురోజున, పొత్తికడుపులో విపరీతమైన నొప్పి... తట్టుకోలేని బాధ... పళ్ళ బిగువున భరించానే కానీ గట్టిగా కేకలు మాత్రం పెట్టలేదు! పొత్తికడుపు పట్టుకొని ఓ మూలగా

**కథ**

కూర్చుండి పోయాను. అమ్మా నాన్నలు నన్ను డాక్టర్ దగ్గరకు తీసుకెళ్ళారు. కొన్ని పరీక్షలు చేసింతర్వాత "ప్రీ మెన్సస్ ట్రబుల్" అంటూ డాక్టర్ ఏవో మందులు రాసిచ్చారు. అవి తాత్కాలికంగా ఉపశమనాన్ని కలిగించాయి.

***

ఎప్పుడూ ఒంట్లో నలతగా ఉంటోంది. ఏ పని చెయ్యాలన్నా బుద్ధి పుట్టడం లేదు. ఎప్పుడూ పడికుండిపోదామా అనిపిస్తుంది. నేనేమైపోతానో తెలియక విపరీతమైన ఆలోచనలు చుట్టుముట్టి నన్ను వివశురాలిని చేస్తోంది. నా ఈ శారీరక బాధను నేను తట్టుకోలేకపోతున్నాను.

***

శారీరకంగా నేను చాలా బలహీనురాలినయ్యాను. శారీరక ఇబ్బందులు... శారీరక వ్యాధులు మనిషిని బాగా కృంగదీస్తాయి. అవి దీర్ఘకాలిక వ్యాధులైతే?... ఎవరైనా మనసును చంపుకోకుండా ఉండగలరా?!

***

నా బాధకన్నా, అమ్మానాన్నల ఆవేదన, వాళ్ళు పడుతున్న క్షోభనూ చూస్తుంటే నాకు చాలా గుండెకోతగా ఉంటోంది. ఒక డాక్టర్ కాదు ఒక ఊరుకాదు... డబ్బును మంచినీళ్ళప్రాయంగా ఖర్చు చేయసాగారు. బిడ్డలపై ఉన్న మమకారంకొద్దీ తల్లిదండ్రులు దేనికైనా వెనుకాడరనే నిజాన్ని నేను ప్రత్యక్షంగా చూస్తున్నాను. అలా వారిని బాధపెడుతూ నేనెందుకు బతికున్నానో నాకర్థం కావటంలేదు. బతికి తల్లిదండ్రులను బాధపెట్టడం మినహా ప్రస్తుతం నేనెవరికి మేలు చేస్తున్నట్టు?

***

ప్రతి ఐదు వందలమంది స్త్రీలలో ఒకరికి కనిపించే అరుదైన వ్యాధి నాకు ఉన్నట్టు చెప్పారు డాక్టర్‌గారు. నిజానికి అది వ్యాధి కాదనీ, జన్మతః వెజైనా అంటే యోనిమార్గం లేకపోవడంతో బహిష్టు సమయంలో రక్తస్రావం యురెత్రా అంటే మూత్రనాళం ద్వారా బయటకు వస్తోందట. దాంతో నాకు అమితమైన బాధ కలుగుతున్నదనీ...

రకరకాల మాత్రలూ, మందులూ, బలానికి టానిక్కులు తాగితాగి బహుశా నాకు నరాల్లో రక్తం బదులు రసాయనాలే ప్రవహిస్తున్నాయేమో?! నోరంతా చేదైపోయింది. ఏదీ తినాలనిపించటం లేదు... దేని మీదా ప్రియం లేదు... ఏ విషయంపైనా ఆసక్తి లేదు...

***

దేవుడిపై భారంవేసి అమ్మానాన్నలు నన్ను వెంటబెట్టుకొని గుళ్ళూ, గోపురాలూ దర్శించుకుంటూ యాత్రలు చేయసాగారు. ఏ దేవుడైనా నన్ను బాగుచెయ్యకపోతాడా, నాపై కరుణ చూపకపోతాడా? అన్న ఆశ వాళ్ళది. మసీదులు, చర్చిలు... ఒకటేమిటి- ఎవరేది చెబితే దాన్ని పాటిస్తున్నారు.

నేనూ ఆ భగవంతుణ్ణి ప్రార్థించాను- భగవాన్! నాకీ బాధావద్దూ... అమ్మా నాన్నలకు ఈ కష్టాలూ వద్దు! నన్ను త్వరగా నీ దగ్గరకు తీసుకుపో... జీవితంపై ఆశ లేనివాళ్ళు చావును కాక మరేం కోరుకుంటారు?

***

ట్రైన్‌లో తిరుపతి బయలుదేరాం. సీట్‌లో వెనక్కు జారగిలబడి కళ్ళు మూసుకొని కూర్చున్నాను. పేదరికాన్ని ఎదుర్కోలేనివాళ్ళు... అన్నీ పోగొట్టుకుని బికారులు అయినవాళ్ళు...మోసగింపబడ్డవాళ్ళు.. తిరుపతి వెళ్ళి స్వామి సన్నిధిలో బలవంతంగా ప్రాణాలు తీసుకుంటారట... ఇప్పుడు నేనూ ఆ నిర్ణయం తీసుకున్నాను. ఔను! తిరుమలలో ఆత్మహత్య చేసుకోవాలని నిర్ణయించుకున్నాక ఎందుకో నాకు తెలియకుండానే నా కళ్ళల్లోంచి కన్నీళ్ళు ఉబికి క్రిందకు జారాయి.

"ఏమైంది మీకు?... ఎందుకలా బాధపడుతున్నారు?" ఎదుటి సీటులోని వ్యక్తి ఆతృతగా ప్రశ్నించాడు.

అమ్మా నాన్నలు క్లుప్తంగా నా గురించి చెప్పారు. అంతా విని- "మీరేం కంగారు పడకండి! మీ అమ్మాయికి నేను వైద్యం చేస్తాను" అన్నాడతను మాకు ధైర్యవచనాలు చెబుతూ. కళ్ళు తుడుచుకుంటూ ఆయన వైపు చూశాను.

"ఇదిగో ఇది నా హాస్పిటల్ చిరునామా! మొదట... మీరు తిరుమల వెళ్ళి దైవదర్శనం చేసుకుని రండి. తర్వాత మీ అమ్మాయికి పరీక్షలు చేసి వైద్యం చేస్తాను".

విజిటింగ్ కార్డులో పేరు చూశాను.

"డా॥ శశాంక్... యూరాలజిస్ట్..."

ఎంతో ఆనందంగా స్వామి దర్శనానికి వెళ్ళాము. సన్నిధిలో కళ్ళు మూసుకొని- "భగవాన్, నీ పవిత్ర స్థలంలో ప్రాణాలు తీసుకోవాలనుకున్న నన్ను... డాక్టర్ రూపంలో వచ్చి బతికిస్తున్నావా? మోడువారిన జీవితాన ఆశలచివుళ్ళు తొడిగిస్తున్నావా? నాకు నయమైతే మరోమారు తిరుపతి వచ్చి గుండు గీయించుకుంటాను స్వామీ..." సజల నయనాలతో ప్రార్థించాను.

***

నర్సింగ్ హోమ్‌లో నాకు పరీక్షలన్నీ పూర్తయ్యాయి.

ప్రతి ఐదు వందలమంది స్త్రీలలో ఒకరికి కనిపించే అరుదైన వ్యాధి నాకు ఉన్నట్టు చెప్పారు డాక్టర్‌గారు. నిజానికి అది వ్యాధి కాదనీ, జన్మతః వెజైనా అంటే యోనిమార్గం లేకపోవడంతో బహిష్టు సమయంలో రక్తస్రావం యురెత్రా అంటే మూత్రనాళం ద్వారా బయటకు వస్తోందట. దాంతో నాకు అమితమైన బాధ కలుగుతున్నదనీ... నేను ఆ నొప్పికి తట్టుకోలేక మానసికంగా కృంగిపోయి ఇలా తయారయ్యానట. నా కేసును ఆయన ఓ ఛాలెంజ్‌గా తీసుకొని నా జీవితాన్ని బాగు చేస్తాననీ... ఆపరేషన్ ద్వారా నాకు కలిగిన ఇబ్బందిని సరిచేస్తాననీ చెప్పారు...

అమ్మా నాన్నలు ఆయన పాదాలకు మొకరిల్లారు.

***


సుమారు ఆరు గంటలపాటు జరిపిన ఆపరేషన్ ద్వారా నాకు కృత్రిమంగా వెజైనా ఏర్పాటు చేసినట్టు డాక్టర్ చెప్పారు. చేతులెత్తి నమస్కరించాను.


"నోనో నాకు కాదు... అక్కడ..." అంటూ కలియుగ వేంకటేశ్వర స్వామి ఫోటోవైపు చూపించారు. నిరాడంబరమైన ఇలాంటి డాక్టర్లు వుండటం వల్లే ఇంకా మానవత్వం నిలిచి ఉంది...

***

నర్సింగ్ హోమ్‌లో ఉన్న దాదాపు ఆ నెలరోజులు నాకు ఎంతో ధైర్యాన్నీ, మానసిక బలాన్నీ ఇచ్చింది అమ్మానాన్నలూ, డాక్టరూకానే కాదు. సుధీర్‌బాబు!

నా ఆరోగ్యం త్వరగా కోలుకోవడానికి సహకరించింది ఆ అమృతమూర్తే! పక్క బెడ్‌లోని పేషెంట్ తాలూకు మనిషతను. బెడ్‌లో అడ్మిట్ కాబడ్డ తన అన్నను ఎంతో ఓపికగా చూసుకునేవాడు సుధీర్. దయాగుణం అతడి నరనరాన జీర్ణించుకుపోయినట్టుంది. గాయాల నుండి కారే చీమూ నెత్తురును అతను ఏమాత్రం చీదరించుకునేవాడు కాదు. తన సోదరుడితోబాటూ నా కోసమూ అతను ఎంతో సమయాన్ని వెచ్చించాడు. ప్రతిసారీ నాకు ధైర్యాన్ని నూరి






జీవితంపై మమతానురాగాలనూ, ప్రేమామృతాన్నీ నింపింది అతనే!

***

"మీరు నన్ను పెళ్ళి చేసుకుంటారా?" ఉన్నట్టుండి ఓరోజు వీలు చూసుకొని అడిగాడతను.

అతను అలా అడుగుతాడని నేను ఊహించలేదు. ఏ వాంఛలూ లేక మామూలు స్త్రీగా జీవితాన్ని గడిపేయాలనుకున్న నాలో ఎన్నో ఆశలను... కోరికలను నింపుతున్నాడు.

"నేను పెళ్ళి చేసుకోవచ్చా?" ఆ సాయంత్రం డాక్టర్‌ను అడిగాను. అందుకాయన నవ్వి- అందరు స్త్రీలలాగే నేనూ వివాహం చేసుకో వచ్చని చెప్పిన మాటలతో నాకు ఈ ప్రపంచమంతా నందనవనంగా తోచింది.

***

సుధీర్‌ను వివాహం చేసుకోవటానికి నా సమ్మతిని తెలిపాను. నేనతని భార్య కావటం- అతని అదృష్టమనీ, అతనిలాంటి అంద విహీనుణ్ణి పెళ్ళి చేసుకోవటానికి నేను అంగీకరించటం అతని పూర్వ జన్మ సుకృతమనీ- నా చేతులు పట్టుకొని స్ఫోటకపు మచ్చలున్న తన చెంపలపై సుతారంగా రాసుకున్నాడు.

అతను కాదు, నేను అదృష్టవంతురాలిని! నిర్జీవమైన నా జీవితానికి ఓ అర్థాన్నిస్తున్న సుధీర్‌బాబుకు నేను జీవితాంతం ఋణపడి ఉంటాను.

చప్పున అతడి పాదాలకు నమస్కరించాను.

***

సుధీర్‌బాబుతో నాకు తిరుమలలోనే వివాహం జరిగింది. సుధీర్ వాళ్ళ సొంత ఊరు చిత్తూరులోనే కాపురం పెట్టాము. అప్పుడప్పుడూ వెళ్ళి డాక్టర్‌ను కలిసి వస్తున్నాము.

'నాకు తల్లినయ్యే భాగ్యంలేదా?'ని ఓరోజు డాక్టర్‌ను అడిగాను.

నాకు ఓ విషయం ముందే చెప్పాలనుకున్నాడట! కానీ ముందే చెబితే, ఎక్కడ నేను పెళ్ళికి అంగీకరించనేమోనని చెప్పలేదట! సుధీరూ నేనూ భార్యాభర్తలుగా ఒకరికోసం ఒకరు బతకవలసిందే తప్ప, మాకు పిల్లలు పుట్టే అవకాశం చాలా తక్కువనీ చెప్పటంతో నేనెంతో కలత చెందాను.

అంటే నేను గొడ్రాలిగా ఉండిపోవలసిందేనా? నేను తల్లిని కాలేనా? స్త్రీకి మాతృత్వం ఒక వరం అంటారే?... మరి ఆ వరాన్ని నేను పొందలేనా?

నేను కన్నీళ్ళు పెట్టుకోవటం చూసి డాక్టరుగారు నన్నెంతగానో ఓదార్చారు. నా శరీర అమరిక అటువంటిది కనుక దేవుడిచ్చింది అంతే అని సరిపెట్టుకుని, ఎవరినైనా అనాథ పిల్లణ్ణి దత్తత తీసుకోమని డాక్టరు సలహా ఇచ్చారు. కానీ డాక్టర్ సలహా నాకు రుచించలేదు.

***

నాకు పిల్లలు కావాలి... నేనూ సంతానాన్ని కనాలి... నేనూ తల్లిని అనిపించుకోవాలి... నాలో పంతం ఎక్కువ కాసాగింది. ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొంటాను... ఎంత బాధైనా పడతాను... కానీ నేను తల్లినై తీరాలి...

రోజురోజుకూ నాలో ఆ కోరిక బలపడసాగింది.

***

'నేను తల్లిని కాబోతున్నట్టు' పరీక్షల్లో తేలగానే నేనెంత సంతోషించానో చెప్పలేను. తన అనుభవంలో ఇది ఓ అరుదైన సంఘటనగా అభివర్ణించి నన్ను ఆశీర్వదించారు డాక్టరుగారు.

***

పురిటినొప్పులు ప్రారంభమయ్యాయి.

సిజేరియన్ చేసి పసికందును వేరుచేసి ఇద్దరికీ ప్రాణం పోశారు డాక్టర్‌గారు. మగపిల్లాడు... నా అదృష్టాన్ని నేనేమని చెప్పను? ఈ ప్రపంచంలో నా అంత అదృష్టవంతురాలు ఇంకెవరైనా ఉన్నారా? బిడ్డను గుండెలకు హత్తుకొని ముద్దులతో ముంచెత్తేశాను. అమ్మానాన్నల ఆనందం వర్ణనాతీతం. సుధీర్ కళ్ళల్లో ఆనందభాష్పాలు.

"చూడమ్మా... రియల్లీ యూ ఆర్ గ్రేట్! మానసిక స్థైర్యంతో, దృఢసంకల్పంతో అనుకున్నది సాధించావు. కంగ్రాట్స్!!" అన్న డా॥ శశాంక్‌గారి మెచ్చికోలు నాకు వెయ్యి ఏనుగుల బలాన్నిచ్చింది.



***

పిల్లాడికి 'రవిచంద్ర' అని పేరు పెట్టాడు సుధీర్. నా బిడ్డను ఎంతో అపురూపంగా... అల్లారుముద్దుగా పెంచసాగాను. నా జీవితానికి ఓ సంపూర్ణత్వాన్నిచ్చిన నా కన్నయ్యకు ఏ చిన్న కీడు జరిగినా నేనెంతో విలవిల్లాడిపోయేదాన్ని.

***

బుడిబుడి నడకల నుండి హైస్కూలు స్థాయి వరకూ వాడు ఆడింది ఆట పాడింది పాటగా సాగింది. హైస్కూల్లో ఎన్.సి.సి.లో చేరతానంటే నేనేమీ అడ్డుచెప్పలేదు. శారీరక దారుఢ్యంతో, క్రమశిక్షణతో పెరగడానికి అది దోహదపడుతుందని భావించి అందులో రవిని చేరడానికి నేను అనుమతినిచ్చాను. సుధీర్ కూడా ఏమీ అడ్డు చెప్పలేదు. రవి కూడా అందులో ఎంతో ఆసక్తిని కనబరుస్తూ ఎన్నో

నాకు పిల్లలు కావాలి... నేనూ సంతానాన్ని కనాలి... నేనూ తల్లిని అనిపించుకోవాలి... నాలో పంతం ఎక్కువ కాసాగింది. ఎన్ని కష్టాలనైనా ఎదుర్కొంటాను... ఎంత బాధైనా పడతాను... కానీ నేను తల్లినై తీరాలి...
రోజురోజుకూ నాలో ఆ కోరిక బలపడసాగింది.

అవార్డులను, హోదాలను పొందాడు.

***

ఈరోజు నా గుండెల్ని చీల్చేసే విషయం చెప్పాడు రవి. వాడికి మిలట్రీలో చేరాలని ఉందట! ఈ విషయం విని నేనెలా సంతోషంగా ఉండగలను? నా నుండి దూరంగా వెళ్ళిపోవడానికా వాణ్ణి నేను కన్నాను?... లేకలేక అపురూపంగా పుట్టిన పిల్లాణ్ణి నేనెలా దూరం చేసుకోగలను?... వాడి ఆసక్తి నా నుండి వాణ్ణి దూరం చేస్తుందని తెలిస్తే ప్రారంభంలోనే నేను దాన్ని తుంచేసి ఉండేదాన్ని! కానీ వాడు ఆ విషయంలో మొండికేసి కూర్చున్నాడు. నా గుండెల్లో చితిమంటలు రేపాడు. నాలో ఎన్నడూ లేని సంఘర్షణను రాజేశాడు! ఈ సంఘర్షణ నుండి నేనెలా బయటపడను?... ఏది పరిష్కారం?! వాణ్ణి సంతోష పెడితే నేను కుమిలిపోవలసిందేగా?... వద్దని వారించాను... దాంతో నా మీద అలిగాడు... అన్నం తినడం మానేశాడు... నాకెన్నడూ లేనంత మానసిక క్షోభను కలిగించాడు. చివరకు వాడు నాకు తెలియకుండానే సెలక్షన్స్‌లో పాల్గొనటం... సెలెక్ట్ అయిపోవటం... జరిగిపోయింది.

***

ట్రైనింగ్‌కు వెళ్ళేముందు ఎన్నో రకాలుగా చెప్పి చూశాను. లాభం లేకపోయింది. వాడి సంకల్ప బలం ముందు నా మాటలూ... వేడు కోలూ... కన్నీళ్ళూ ఎందుకూ పనికి రాకుండా పోయాయి.... నా శరీరంలోని ఒక ముఖ్యమైన భాగాన్ని ఎవరో నా నుండి వేరు చేస్తున్నట్టు పొగిలి పొగిలి ఏడ్చాను... వాణ్ణి నేను ఆపలేకపోయాను.

***

డైరీ మూసేసి దాన్ని అలాగే తన హృదయానికి హత్తుకున్నాడు రవిచంద్ర.

అసాధ్యమనుకున్నదాన్ని సుసాధ్యం చేసి, సంపాదించుకున్నది చేజారిపోతుంటే ఎవరైనా కుమిలిపోక ఏం చెయ్యగలరు? తన కోసం... తన తల్లి పడ్డ తాపత్రయాన్ని తలచుకున్నకొద్దీ ఎవరో తన గుండెను పిండేసినట్టుగా ఫీలయ్యాడు రవిచంద్ర.

అమ్మ మనసు తాను తెలుసుకున్నాడు. మరి... తన ఆలోచనలేమిటో, భావాలేంటో అమ్మకు తెలియాలిగా...

కలమూ... కాగితమూ అందుకున్నాడు.

"అమ్మా... నిన్ను బాధపెట్టినందుకు నన్ను క్షమించమ్మా! చిన్నప్పటి నుండి నాకు నువ్వన్నా... ఈ దేశమన్నా చెప్పలేనంత ఇష్టం. వల్లమాలిన అభిమానం. ప్రతిరోజూ బళ్ళో- 'భారతదేశము నా మాతృభూమి... భారతీయులందరూ నా సహోదరులు...' అని చేసే ప్రతిజ్ఞ నాలో నరనరాన జీర్ణించుకుపోయింది. బళ్ళో పిల్లలకు ప్రార్థన చెప్పించి... ప్రతిజ్ఞ చేయించి... తరగతులు ప్రారంభించటం కేవలం ఆనవాయితీ కోసమే కాదు, దాన్ని ఆచరించి చూపాలన్న సంకల్పం నాలో రోజురోజుకూ బలపడసాగింది. ఈ దేశంలో పుట్టినందుకు ఈ దేశం ఋణం తీర్చుకోవాలనిపించింది. ఎలాగో పుట్టి... ఎలాగో చనిపోవడంలో ఏముందమ్మా గర్వకారణం? అలా సాదాసీదాగా చనిపోవటం నాకిష్టం కూడా లేదు. దేశంకోసం ప్రాణాలర్పించటం గొప్పగా... గర్వంగా భావిస్తాను. అందుకే దేశసేవే నేను జీవిత లక్ష్యంగా పెట్టుకున్నాను.

మొదట్లో ఎన్.సి.సి.లో చేరినపుడు నువ్వు అభ్యంతరం చెప్పకపోవటంతో సంఘసేవపై

నీలోని ఓ ముఖ్య భాగంగా నన్ను తలచి, దాన్ని దూరం చేసుకుంటున్నావని వాపోయావే- అమ్మా... మన దేశాన్ని విచ్ఛిన్నం చేయటానికి శత్రువులు కుటిల ప్రయత్నాలు సాగిస్తున్నారే... మరి భరతమాత ఎంతగా కుమిలిపోయుండాలి? ఒక్కసారి ఆలోచించమ్మా! ఆ శోకాన్ని చూస్తూ మనం ఊరుకుండిపోవాలా?

నీకూ సదభిప్రాయమే ఉందని గర్వపడ్డాను. కానీ నేను సైన్యంలో చేరతానని అడిగితే నువ్వు నిరాకరించినపుడు నేను ఆశ్చర్యపోయాను.

అయినా నేను పట్టువిడవక సెలక్షన్స్‌కు వెళ్ళాను. సెలక్ట్ అయ్యానని తెలిసి ఎంత పొంగిపోయానో చెప్పలేను. అవకాశం చిక్కినందుకు అది నా పూర్వజన్మ సుకృతంగా భావించాను. ట్రైనింగ్‌కు వెళుతున్నప్పుడు, నీ నుండి నేను దూరమవుతున్నానని నీవెంతగా ఘర్షణకు లోనయ్యావో- అంతకు వందరెట్లు నేనూ అనుభవించానమ్మా... నిన్ను వదిలివెళ్ళడం నాకూ బాధాకరమేనమ్మా!

నీలోని ఓ ముఖ్య భాగంగా నన్ను తలచి, దాన్ని దూరం చేసుకుంటున్నావని వాపోయావే- అమ్మా... మన దేశాన్ని విచ్ఛిన్నం చేయటానికి శత్రువులు కుటిల ప్రయత్నాలు సాగిస్తున్నారే... మరి భరతమాత ఎంతగా కుమిలిపోయుండాలి? ఒక్కసారి ఆలోచించమ్మా! ఆ శోకాన్ని చూస్తూ మనం ఊరుకుండిపోవాలా? రేయింబవళ్ళు అప్రమత్తంగా ఉండి మనం దాన్ని కాపాడుకోవాలా వద్దా చెప్పమ్మా! ఎవరో సరిహద్దుల్లో ఉండి పోరాడుతుంటే మనమిక్కడ హాయిగా ఎలా ఉండగలమమ్మా?... దేశం కోసం ఎందరో ప్రాణాలర్పిస్తుంటే గుండెలమీద చేతులుంచుకొని ఎలా నిద్రపొమ్మంటావమ్మా?... ఒక తల్లికి మంచి కొడుకుగా ఉండటంకన్నా, సైనికుడిగా ధైర్యసాహసాలు ప్రదర్శించి అమరుడవటమే నాకు తృప్తినిస్తుందమ్మా! అందుకే నీ మాటలు పెడచెవిన పెడుతున్నాను. మధ్యలో మనసు మార్చుకుని తిరుగు ప్రయాణానికి టిక్కెట్ కొనుక్కునే మనోదౌర్బల్యం నాకు లేదమ్మా. పట్టుదల... దృఢసంకల్పం నీ నుండే నాకు సంక్రమించాయి... నేను నీ కొడుకునమ్మా... నా గురించి ఎదురుచూడకుండా, గుండె నిబ్బరం చేసుకొని నన్ను ఆశీర్వదించమ్మా!!...

ఎప్పుడూ నీ కడుపున పుట్టాలని కోరుకునే

రవిచంద్ర

ట్రైన్ దిగగానే ఉత్తరాన్ని పోస్ట్‌చేసి ముందుకు అడుగులు వేశాడు రవిచంద్ర. ●

